www.vaarthavedhikasurya.com


RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | గురువారం 08, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 228 | పేజీలు: 08 | వెల: 5/-




## ఫిబ్రవరి 1న సండే.. సస్పెన్స్‌లో బడ్జెట్

న్యూఢిల్లీ,జనవరి7(వార్త వేదిక సూర్య):
ప్రతి ఏటా ఫిబ్రవరి 1వ తేదీ రాగానే దేశం చూపు పార్లమెంట్ వైపు ఉంటుంది. కానీ ఈసారి అంటే బడ్జెట్ 2026 విషయంలో ఒక చిన్న చిక్కు వచ్చి పడింది. ఆ రోజూ ఆదివారం కావడమే దీనికి కారణం. మరి సెలవు రోజైన ఆదివారం నాడు బడ్జెట్ ప్రవేశపె

మిగతా 2లో..

## సీఎం కప్ క్రీడల పోస్టర్ ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జనవరి7(వార్త వేదిక సూర్య):
సీఎం కప్-2025 సెకండ్ ఎడిషన్ పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, సోనీబాల తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామస్థాయి, 28 నుంచి31 వరకు మండలస్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయి, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయి, ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయి. మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.

## అమెరికాలో చట్టవిరుద్ధ పనులు చేయకండి

- అది మీ వీసాపై ప్రభావం చూపుతుంది
- భారతీయ విద్యార్థులకు అమెరికన్ ఎంబసీ హెచ్చరిక



న్యూఢిల్లీ,జనవరి7(వార్త వేదిక సూర్య):
ఇండియాపై అమెరికా కక్ష కట్టినట్లే ఉంది. ఇటీవల అగ్రరాజ్యం వ్యవహరిస్తోన్న తీరు చూస్తుంటే అట్లే అనిపిస్తోంది. ఒకవైపు సుంకాల పేరుతో ఇండియాపై ట్రంప్ ఇష్టారీతిన టారిఫ్స్ విధిస్తుంటే.. మరోవైపు భారతీయ విద్యార్థులపై అమెరికా కఠిన ఆంక్షలు విధిస్తుంది.

మిగతా 2లో..

# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు?



- అధికారులను సన్నద్ధం చేసిన కమిషనర్
- కలెక్టర్లు, అఅధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- ఓటర్ల జాబితాల సవరణ, అభ్యంతరాలపై షెడ్యూల్
- ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశం

హైదరాబాద్,జనవరి7(వార్త వేదిక సూర్య):
తెలంగాణలో ఇటీవలే గ్రామ పంచాయతీ ఎన్నికలు సమమర్థంగా నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. తాజాగా మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించింది. ఈ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) కసరత్తు చేస్తోంది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్, కార్పొరేషన్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలు, టైమ్‌లైన్స్‌పై కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. అందుకోసం బుధవారం జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నతాధిరులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా గతేడాది డిసెంబర్‌లో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సంఘం విజయవంతంగా నిర్వహించింది. తాజాగా.. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. అందుకోసం జిల్లా, మున్సిపల్ ఉన్నతాధికారులతో ఎస్ఈసీ కీలక సమావేశం నిర్వహించింది. ఈ మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగుతాయని ఒక చర్చ సైతం సాగుతోంది. ఈ క్రమంలో తాజా ఆదేశాల మేరకు జనవరి 12లోగా ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఈ సందర్భంగా ఆయా అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. అలాగే జనవరి 13న టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది.

ఇక.. జనవరి 16న పోలింగ్ స్టేషన్ల వారీగా.. ఫొటోలతో కూడిన తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని సూచించింది. బ్యాలెట్ బాక్సులు, అవసరమైన సామగ్రి సిద్ధం చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఎస్ఈసీ ఆదేశించింది. ఇక 2019 నాటి ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని స్పష్టం చేసింది. పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోల ద్వారా ఓటర్ల వివరాలను పరిశీలన చేయాలని సూచించింది. ఆన్‌లైన్‌లో కూడా ఓటరు నమోదు, మార్పులకు అవకాశమిచ్చిందని వివరించింది. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయాలని జారీచేసిన ఆదేశాల్లో ఎస్ఈసీ స్పష్టం చేసింది. జనవరి 12 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ, 13 వరకు అభ్యంతరాల పరిశీలన ప్రారంభం, 16న ఓటరు జాబితా విడుదల చేయాలని ఆదేశం ఇచ్చారు. సమావేశంలో భాగంగా కలెక్టర్లకు ముఖ్యంగా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాల ప్రచురణపై డెడ్‌లైన్లు నిర్దేశించారు. జనవరి 12వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితాను తప్పనిసరిగా ప్రచురించాలని ఈసీ ఆదేశించింది. 13వ తేదీ నాటికి పోలింగ్ స్టేషన్ల వివరాలతో కూడిన ముసాయిదా జాబితాను

మిగతా 2లో..

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని ఆదరించండి

- కేంద్రమంత్రి బండి సంజయ్ వినతి




హైదరాబాద్,జనవరి7(వార్త వేదిక సూర్య):
బిజెపితోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని, డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లనే రాష్ట్రం పురోగమనిస్తుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ ఉజ్వంలంగా ఉందన్నారు. తెలంగాణలో కూడా భవిష్యత్ బాగుండాలని కోరుకుంటున్నామని అన్నారు. జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో భాజపాకు అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

మిగతా 2లో..

## ఐ బొమ్మ రవికి కోర్టులో చుక్కెదురు

- ఐదు కేసుల్లో బెయిల్‌ను తిరస్కరించిన నాంపల్లి కోర్టు



హైదరాబాద్,జనవరి7(వార్త వేదిక సూర్య):
పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవికి నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. అతడి బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని రవి కోర్టును ఆశ్రయించాడు.

మిగతా 2లో..

## సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్



- అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్
- ప్రపంచ పర్యాటకంగా తెలంగాణ అభివృద్ధి
- అధికారులతో కలిసి సమీక్షించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్,జనవరి7(వార్త వేదిక సూర్య):
ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్' పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

మిగతా 2లో..

## గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

- తెలుగుజాతి ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి
- రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడడం సరికాదు
- దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి
- దేవాదులకు తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు
- జగన్ వల్లనే మరో ఆరేళ్లు వెనక్కి పోయిన పోలవరం
- జగన్ అవినీతి కేసులపై విచారణకు 30 ఏళ్లు పట్టవచ్చు
- ప్రాజెక్ట్ పనులు పరిశీలించాక...మీడియాతో చంద్రబాబు



ఏలూరు,జనవరి7(వార్త వేదిక సూర్య): గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నట్లు వెల్లడించారు. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే..

మిగతా 2లో..



## 50 కోట్ల జీఎస్టీ పన్ను ఎగవేత

- ఆరెంజ్ డైరెక్టర్ సునీల్ కుమార్ అరెస్ట్
- ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ఎంపి చేతన్ కూడా అరెస్ట్

హైదరాబాద్,జనవరి7 (వార్త వేదిక సూర్య):
జీఎస్టీ పన్ను ఎగవేత కేసులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ హైదరాబాద్ జోనల్ యూనిట్ దాడులను మరింత ముమ్మరం చేసింది. డేటా అనలిటిక్స్, అంతర-ఏజెన్సీ సమన్వయంతో సేకరించిన ప్రత్యేక సమాచారంతో, భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్రాష్ట్ర పన్ను మోసాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జీఎస్టీ చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డ ఇద్దరు ప్రముఖ కంపెనీల

మిగతా 2లో..

## కేసీఆర్ అప్పులు చేసింది నిజమే..!

- ఆ అప్పులు తెలంగాణ అభివృద్ధి కోసమే
- సీఎం రేవంత్ ఫ్రస్టేషన్‌లో ఉన్నాడు
- కొత్త పల్లవి అందుకున్న బీఆర్ఎస్ నేత కెటిఆర్



ఖమ్మం,జనవరి7(వార్త వేదిక సూర్య):
తెలంగాణకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అద్భుతమైన ప్రాజెక్టులు తీసుకొచ్చారని కెటిఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ అప్పు చేసిన మాట వాస్తవమేనని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అయితే చేసిన అప్పు తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగించారని వివరించారు. ఇందులో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదన్నారు. ఇకపోతే సీఎం రేవంత్ రెడ్డి తీవ్రమైన ఫ్రస్టేషన్‌లో ఉన్నారని కెటిఆర్ అన్నారు. ఆయనలో అంత ఫ్రస్టేషన్ ఎందుకో తనకు అర్థం కావడం లేదని తెలిపారు. సెక్యూరిటీ వాళ్ళతో పాటు పోలీసుల్ని సైతం ఆయన కొడుతున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో ఉన్నాడని.. అరుస్తున్నాడు.. కొడుతున్నాడు.. రేపు ఎవరినైనా కరుస్తాడేమో జాగ్రత్త' అంటూ సీఎం భార్య గీతకు ఈ సందర్భంగా కేటీఆర్ హితవు పలికారు. అధికార కాంగ్రెస్ పార్టీలోని అగ్రనేతలకు, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీలోని కీలక నేతల మధ్య మాటలు తూటాలు పేలుతున్న క్రమంలో కెటిఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ రెండు పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలతో మాటల వేడి బాగా పెరిగింది. తాజాగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బుధవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతుబంధు ఏమైందని ప్రశ్నిస్తే.. లాగులో తొండలు వదులుతాం అంటున్నారని మండిపడ్డారు. ఎప్పటికప్పుడు న్యూఢిల్లీ పోయి కప్పం కట్టి వస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో కప్పం కట్టకపోతే తన పదవి ఉండదని.. ఊడిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్‌కి తెలుసునన్నారు. తాను ఆంధ్రప్రదేశ్ వెళ్లి చదువుకుంటే తప్పు.. ఆయన మాత్రం ఆంధ్రాలోని భీమవరంకు చెందిన వ్యక్తిని అల్లుడిగా తెచ్చుకోవచ్చు నంటూ కేటీఆర్ వ్యంగ్యంగా పేర్కొన్నారు. తాను అమెరికాలో బాత్ రూమ్‌లు కడుక్కుంటున్నానని అన్నారు. మరి అమెరికాలో

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# కబ్జాదారుల భూ ఆక్రమణలకు చెక్

## పెద్దమంగళారం అక్రమ కూల్చివేతలపై అడ్వకేట్ రాజేష్ ప్రెస్‌మీట్

**మోయినాబాద్ మున్సిపాలిటీ, జనవరి 07(వార్త వేదిక సూర్య):** మండలంలోని పెద్దమంగళారం గ్రామ రెవెన్యూ పరిధిలో రాఘవేంద్ర సొసైటీ పేరిట అక్రమంగా వెలసిన ఇండ్లు, కబ్జాలకు సంబంధించిన ప్రీకాస్ట్ గోడలను హెచ్‌ఎండీఏ, మున్సిపాలిటీ అధికారులు ఇటీవల కూల్చివేయగా, బాధితులు మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం కోర్టు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న పట్టాదారుల తరఫున అడ్వకేట్ రాజేష్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. వివరాలు..

### కబ్జాదారుల భూ ఆక్రమణలకు చెక్

రాఘవేంద్ర సొసైటీ పేరిట ఫేక్ డాక్యుమెంట్లతో ప్లాట్ల రిజిస్ట్రేషన్లు – కోర్టు ఆదేశాలతో 16 ఎకరాల భూమి స్వాధీనం అందులో కట్టిన 12 ఇండ్లు కూల్చివేత నిందితులపై 6 కేసులు నమోదు మోయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగళారం గ్రామంలో భూ కబ్జాదారుల అక్రమాలకు ఎట్టకేలకు అడ్డుకట్ట పడింది. చట్టబద్ధ యజమానులు డి. సురేష్ రెడ్డి, శ్రీనివాస రాజులు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న అన్యాయానికి న్యాయస్థానాల ద్వారా ఊరట లభించింది.

వివరాల్లోకి వెళ్తే.. మొయినాబాద్ మున్సిపాలిటీ పెద్దమంగళారం రెవెన్యూలోని సర్వే నెంబర్లు 210,211,212 లలో 16 ఎకరాల భూమిని రాఘవేంద్ర కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ (ప్రెసిడెంట్ జయరామి రెడ్డి), 1987,88,89లో కొనుగోలు చేసింది. 1998లో హైదరాబాద్కు చెందిన సురేశ్ రెడ్డి, శ్రీనివాస్ రాజులకు అగ్రిమెంట్ ఆఫ్ సేల్ చేసింది. కొంత అమౌంట్ ఇచ్చిన వాళ్లు మిగితా దాని కోసం గడువు పెట్టారు. అయితే ఎంతకు రిజిస్ట్రేషన్ చేయక పోవడంతో సురేష్ రెడ్డి, శ్రీనివాస్ రాజు 2005లో కోర్టుకు వెళ్లారు.




విచారణ చేపట్టిన కోర్టు 2007లో అగ్రిమెంట్ హోల్డర్లకు అనుకూలంగా డిక్రీ ఇచ్చింది. మిగితా డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు 2011లో రిజిస్ట్రేషన్ కూడా అయిపోయింది.

### ఫేక్ సొసైటీ క్రియేట్ చేసిన నిందితులు

అయితే వీళ్లు విదేశాల్లో ఉండడంతో హరికిరణ్, హర్షవర్ధన్ అనే వ్యక్తులు రాఘవేంద్ర కో ఆపరేటివ్ సొసైటీగా ఫేక్ సంస్థను క్రియేట్ చేసి సంతోష్ నాయక్ అనే మధ్యవర్తి ద్వారా గిరిజనులకు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి 12 ప్లాట్లు విక్రయించారు. దీంతో వాళ్లు ఇండ్లు, రేకుల షెడ్లు నిర్మించుకున్నారు. 111 జీవో కావడంతో మున్సిపల్ అధికారులు పలుమార్లు నోటీసులు పంపినా వాళ్లు స్పందించలేదు. ఈ నేపథ్యంలో అసలు ఓనర్లు హైకోర్టును ఆశ్రయించగా, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మున్సిపల్, హెచ్ ఎండీఏ అధికారులు సర్వే నిర్వహించి 111 జీఓ భూమిలో అక్రమంగా నిర్మించిన 12 ప్లాట్లు, షెడ్లు ఉన్నట్టు నిర్ధారించారు. కోర్టు ఆదేశాల మేరకు డిసెంబర్ 30, 2025న పోలీసు బందోబస్తుతో అక్రమ నిర్మాణాలను పూర్తిగా కూల్చివేశారు. ప్లాట్లకు చుట్టూ ఉన్న ప్రహరీలు తొలగించారు. కాగా, ఈ ప్లాట్లు, ఇండ్లపై మధ్యవర్తులే లోన్ తీసుకున్నట్లు తెలిసింది. ఆ తర్వాత మళ్లీ ఈ సంవత్సరం హైకోర్టులో ప్రభుత్వం, ఆర్డీవో, తహసీల్దార్, సురేష్రెడ్డి, శ్రీనివాస్ రాజును పార్టీలుగా చేస్తూ పిటిషన్ కూడా వేయడం గమనార్హం.

### నిందితులపై 6 కేసులు

భూ కబ్జాలు, బెదిరింపులు, దాడుల ఆరోపణలతో రాఘవేంద్ర సొసైటీ అధ్యక్షుడు, కార్యదర్శి సహా ఇతరులపై మోయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. కేసు నెం. 367/2019 – IPC 447, 427, 506 (భూ ఆక్రమణ, బెదిరింపులు), కేసు నెం. 560/2021 – IPC 447, 427 (అక్రమ ప్రవేశం, నష్టం), కేసు నెం. 73/2024 – IPC 447, 427, 504, 506 r/w 34, కేసు నెం. 552/2024 – BNS సెక్షన్ల కింద దాడి, బెదిరింపుల కేసు, కేసు నెం. 52/2025 – BNSతో పాటు Sn/ST (అట్రాసిటీ) చట్టం కింద కేసు, కేసు నెం. 788/2025 BNS సెక్షన్ల కింద మరో కేసు నమోదైంది.

వారి దగ్గర పత్రాలుంటే తీసుకురమ్మంటున్నాం: న్యాయవాది రాజేష్ ఇండ్ల నిర్మాణ సమయంలోనే అధికారులు నోటీసులు పంపించినా గిరిజనులు స్పందించలేదని భూ యజమానుల తరఫు న్యాయవాది రాజేష్ తెలిపారు. వాళ్ల దగ్గర ఏమన్నా పత్రాలు ఉంటే తమ వద్దకు రావాలని కోరారు. అవకాశం ఉంటే వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. ఈ ఇష్యూ తో ఏ పార్టీ నాయకులకు సంబంధం లేదని, అనవసరంగా ప్రభుత్వ పెద్దలను ఇందులోకి లాగుతున్నారని మండిపడ్డారు. కొందరు కిరాయి మనుషులు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

# లంబాడిల ఇండ్లను కూల కొట్టిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే ప్రెస్ మీట్ పెట్టి లంబాడి జాతికి క్షమాపణ చెప్పాలి**

**తమ ఫామ్ హౌస్ కోసం తన అన్నదమ్ములతో లంబాడిల ఇండ్లను కూలగొట్టి భూములను లాక్కోవాలని కుట్ర**

**లంబాడి ఓట్లతో గెలిచి ఈరోజు రాష్ట్రంలో లంబాడి జాతి భూములనే గుంజుకుంటున్న రేవంత్ రెడ్డి సర్కార్**

**మూడవాత్ రాంబల్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు**





**మొయినాబాద్ మున్సిపాలిటీ, జనవరి 07(వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా, మొయినా బాద్ మండలం, పెద్ద మంగళారం గ్రామ పంచాయతీ, సర్వే నెంబరు 210,211,212లో రాఘవేంద్ర సొసైటీ 1986లో వెంచర్ వేసి ప్లాట్లు చేసి 150 మందికి అమ్మారు. ఈ ప్రయివేటు భుమిలో గత కొంత కాలంగా కొందరు లంబాడి, గిరిజన కులాలకు చెందిన వారు మొయినా బాద్ మున్సిపల్ అనుమతితో పక్కా ఇల్లు కట్టుకొని నివసిస్తున్నారు. అయితే కొందరు స్థానిక రాజకీయ పార్టీల కు చెందిన నాయకులు ఈ విలువైన భూమిపై కన్నేసి కాజెయాలని తిరుపతి రెడ్డి తో చేతులు కలిపి గత నెల డిసెంబరు 30, 2025 న రాత్రి తెల్లవారు ఝాము 3 గంటలకు మున్సిపల్ సిబ్బంది తో పాటు, 100మంది పోలీసులు, 100 మంది బౌన్సర్లు అక్రమంగా వచ్చి అక్కడ ఉంటున్న వాళ్ళ కు కొట్టి, ఇళ్ళను కూల్చివెసారు. బాధితులు స్థానిక పోలీసు స్టేషన్ లో, జాతీయ గా కమిషన్, రాష్ట్ర గాఅ,గా కమిషన్ లకు ఫిర్యాదు చేసారు. మా గిరిజన లంబాడీ కుటుంబం లకు న్యాయం జరిగే వరకు పోరాడతమని మూడవాత్ రాంబల్ నాయక్ అని అన్నారు,

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సుమారు 50 (లంబాడి )గిరిజన కుటుంబాలు తమ స్వగ్రామాల్లో ఉన్న భూములను అమ్ముకుని, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగళారం (సర్వే నం: 210, 211, 212)లో 16 ఎకరాల్లో ప్లాట్లు కొనుగోలు చేసుకున్నాయి.

పేద లంబాడిలనే కనికరం లేకుండా.. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా.. తెల్లవారుజామున నిద్రలో ఉన్న వారిని రోడ్డున పడేసింది రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కారు. సామాన్లు కూడా తీసుకోనివ్వకుండా బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేసింది. పిల్లాపాపలతో లంబాడి మహిళలు, వృద్ధులు రోడ్డున పడి విలపిస్తున్నారు.

"నేను గర్భిణీని అని చెప్పిన కూడా చూడకుండా పోలీసులు కడుపు మీద కాలుతో తన్నారు ఆ నొప్పులు భరించలేక రాత్రంతా ఆసుపత్రిలోనే ఉన్నారూ. ఈ దౌర్జన్యం వెనుక రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఉన్నాడు అని అక్కడి ప్రజలు ఆరోపిస్తూన్నారు లంబాడీలు ఇక్కడ ఉండకూడదనే కుట్రతోనే వాళ్ల ఇల్లు కూలుస్తున్నారు" అని బాధితులు ఏడుస్తూ తెలిపారు,

తమ కుటుంబ ప్రయోజనాల కోసం.. ఫామ్ హౌస్ నిర్మించడం కోసం నిరుపేద లంబాడి గిరిజనుల ఇండ్లను కూల్చి వారి భూములను దౌర్జన్యంగా గుంజుకుంటున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అన్న తిరుపతిరెడ్డి పైన చర్యలు తీసుకోవాలని వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తక్షణమే అరెస్టు చేయాలని, వారిని ఈ రాష్ట్రం నుండి బహిష్కరించాలని, అలాగే వారి అనుచరులు బోన్సర్లు , మున్సిపల్ అధికారులు పోలీసులపై చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తూ ఉన్నది. లంబాడీల ఓట్లు వేసి గెలిపించినందుకు లంబాడి ఇలా ఇండ్లను కూలగొడుతున్నారా ? రేవంత్ రెడ్డి గారు మీ పైన మీ అన్న పైన ఆరోపణలు చేస్తున్నరు, కనుక తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని మీరు ప్రెస్మీట్ పెట్టి దీనిపైన వివరణ ఇవ్వాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ ఉన్నది. లేనియెడల దీని వెంబడి మీరు ఉండి మీ అన్నదమ్ముల ద్వారా మీరే ఈ లంబాడీల ఇండ్లను కూలగొట్టారని భావించాల్సి వస్తుందని తెలియజేస్తున్నాం.

కాంగ్రెస్ ప్రజాపాలనలో రేవంత్ రెడ్డి సోదరులు తిరుపతి రెడ్డి కొండల్ రెడ్డి పేద ప్రజలు ఇండ్లు కూల్చుతున్నారు.

పేద ప్రజలు రాత్రి పగలు కష్టపడి రూపాయి రూపాయి జమ చేసి ఇల్లు జాగా కొనుక్కొని చట్టపరంగా ప్రభుత్వం అనుమతులు తీసుకొని ఇల్లు కట్టుకుంటే రేవంత్ రెడ్డి సోదరుల వాళ్ల ఫామ్ హౌస్ కోసం పేద ప్రజల ఇండ్లను కూల్చిన పోలీసులు మున్సిపల్ అధికారులు . ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఏండ్లను కుల్చిన మున్సిపల్ అధికారులు మరియు పోలీసులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని సస్పెండ్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ ఉన్నది.

ఈ సంఘటన జరిగిన ప్రాంతాన్ని ఈ రోజు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు మూడవాత్ రాంబల్ నాయక్ తో పాటు రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి ప్రతినిధుల బృందం మూడవాత్ మోహన్ నాయక్, మోతిలాల్ నాయక్, పాత్లవత్ బాబురాజ్ నాయక్, చందర్ నాయక్, కిషన్ నాయక్ లతో కలిసి ప్రతినిధి బృందం ఇండ్లు కోల్పోయిన కుటుంబాలతో మాట్లాడం జరిగింది వారికి న్యాయం జరిగే వరుకు వారికి అండగా ఉంటామిని, , భరోసా ఇచ్చారు.



# రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలి

**- సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత**

**రామన్నపేట, జనవరి 07(వార్త వేదిక సూర్య):** రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జి.సబిత అన్నారు. రోడ్డు రవాణా భద్రత మాసోత్సవ సందర్భంగా బుధవారం నాడు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష, సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ డి.సత్తయ్య హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ డ్రైవింగ్ లేదా కాలినడకన వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్టు, హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధన ఉల్లంఘించిన యడల మోటార్ వాహన చట్టం ప్రకారం శిక్షకు అర్హులవుతారని, వాటిపట్ల అందరూ అవగాహనతో ఉండాలని అన్నారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు లైసెన్సులు పొందాలని డ్రైవింగ్ లైసెన్స్ లేనియెడల దొరికితే వారి తల్లిదండ్రులు శిక్షకు అర్హులు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా రవాణా శాఖ నుండి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు హర్షవర్ధన్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి, రామన్నపేట తహశీల్దార్ లాల్ బహుదూర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఎ. మసీద్, కమిటీ సభ్యులు, ఏజీపి సుక్క శ్రావణ్ కుమార్, సీనియర్ అడ్వకేట్ జినుకల ప్రభాకర్, ప్యానల్ అడ్వకేట్ లు బి.డేవిడ్, మామిడి వెంకట్ రెడ్డి, అడ్వకేట్ లు ఎన్.మోగిలయ్య, దినేష్, యాదాసు యాదయ్య, కునూరు శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.జగదీష్, మండల విద్యాధికారి గవ్వ జ్యోతి, సబ్ ఇన్స్పెక్టర్ డి.నాగరాజు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు, స్కూల్ కరస్పాండెంట్ చిట్టిబాబు, మల్లిఖార్జున్, నరేందర్ రెడ్డి, మాటిన్, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కోక సబిత, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, జూనియర్ కళాశాల విద్యార్థులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అరవిందరాయుడుకు ఆత్మీయ సన్మానం

**మోత్కూరు, జనవరి 07(వార్త వేదిక సూర్య):** మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన దేవినేని అరవిందరాయుడు కు బుధవారం నాడు ఆయన కార్యాలయంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ




సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి దిశగా నిరంతరం పాటు పడాలని కోరారు. అనంతరం హెచ్.ఎం .అరవిందరాయుడు మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయుల సహకారంతో నిరంతర కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు బయ్యని రాజు, కలిమెలనర్సయ్య , మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్ నాయకులు సజ్జనం పాండు తదితరులు పాల్గొన్నారు.






# మంత్రులను కలిసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, జనవరి 07(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లను బుధవారం రోజు హైదరాబాద్ లో ని మంత్రుల నివాస భవనాల సముదాయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే కోరుట్ల నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి మంత్రుల వద్ద ప్రస్తావించారు సమస్యల పరిష్కారానికి ఇరువురు మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.

# నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లకు ఆత్మీయ సన్మానం

**కోరుట్ల, జనవరి 07(వార్త వేదిక సూర్య):** కథలాపూర్ మండల కేంద్రంలో గల పద్మశాలి కమ్యూనిటీ భవనంలో బుధవారం రోజు జగిత్యాల జిల్లా పద్మశాలి కమ్యూనిటీ కార్యవర్గ సభ్యుడు పులి హరిప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు,



ఉపసర్పంచులుగా వార్డు మెంబర్లను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల పద్మశాలి సంఘనీ ప్రధాన కార్యదర్శి వంగరి రాజారం, చిలుక అశోక్, కథలాపూర్ పద్మశాలి సంఘనీ అధ్యక్షులు వాసాల బుచ్చిరాజం, భోగరి గంగాధర్, పారిపెల్లి ప్రవీణ్, వాసాల సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్‌ను సన్మానించిన ఎమ్మెల్యే మందల సామేల్

**గుండాల, జనవరి 07(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామెల్ గారు జేతురం తండా సర్పంచ్ బుక్య సంతోష్ నాయక్ గారిని అభినందించి, సన్మానించడం జరిగింది, అన్ని వర్గాల ప్రజల కోసం తమ్ముడు ఎప్పుడు ముందే ఉంటాడు తమ్ముడు అంతకుముందు లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తెలంగాణ ఉద్యమం నుంచి తమ్ముడు పనిచేస్తున్నాడు సబండ వర్గ ప్రజల సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే యువ నాయకుడు సర్పంచ్‌గా గెలవడం శుభ పరిణామం నేటి యువతకి తమ్ముడు సంతోష్ నాయక్ ఆదర్శం ఇంక నిలవాలని కొనియాడారు, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు చత్రపతి శివాజీ ఏర్పాటుకై రౌండ్ టేబుల్ సమావేశం...

**మోత్కూరు, జనవరి 07(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయుటకు పట్టణంలోని అన్ని విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల, రాజకీయ పార్టీ నాయకులతో ఈనెల 8న ఉదయం 11 :30 గంటలకు శాఖ గ్రంధాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు విగ్రహా ప్రతిష్ట నిర్వాహకులు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సామాజిక బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరూ భాగస్వాములై సకాలంలో రావాలని కోరారు.

# భువనగిరిలో జరిగే జాస్ టాలెంటో ఫియెస్టా కార్యక్రమం

**ముఖ్య అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రాక**

**ప్రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి**

**యాదాద్రి భువనగిరి, జనవరి 07(వార్త వేదిక సూర్య):** నర్సరీ నుంచి హైస్కూల్ వరకు విద్యార్థుల ప్రత్యేక ప్రతిభలను వెలికితీసేలా 'జాస్ టాలెంటో ఫియెస్టా 8 9 తేదీలలో సుమంగళి ఫంక్షన్ హాల్ లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ (బచ్పన్, అకడమిక్ హైట్స్, హ్యాపీ మెడోస్ స్కూల్స్) చైర్పర్సన్ తీగల జయలక్ష్మి అన్నారు.



ఈ కార్యక్రమానికి స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు జిల్లా విద్యాధికారి మరియు గ్రంథాల చైర్మన్, ప్రముఖులు, విద్యావేత్తలు హాజరవుతున్నట్లు తెలిపారు.

# మోత్కూరు-రాజన్నగూడెం రోడ్డు పనులను పూర్తి చేయాలని రాస్తారోకో..



మోత్కూరు, జనవరి 07(వార్త వేదిక సూర్య):
మోత్కూరు పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుండి రాజన్న గూడెం వరకు అసంపూర్తిగా ఉన్నట్టువంటి రోడ్డును వెంటనే పూర్తి చేయాలని భాజపా పట్టణ అధ్యక్షురాలు చాలా మంజులారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఈ మేరకు భాజపా పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఈ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మంజులారెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్డు మరమ్మతులకు గత ప్రభుత్వం 5.80 రూపాయలు మంజూరు చేసిన గత నాలుగు సంవత్సరాల నుండి పూర్తి చేయకపోవడం వల్ల తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డు గుండా ద్విచక్ర వాహనాలు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు,, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య, మాజీ రైల్వే బోర్డు సభ్యులు, కొణతం నాగార్జున రెడ్డి , జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, ఎడ్ల రాము, పోచం సోమయ్య, కాంబోజు మహేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి జినుకల దశరథ, అన్నెపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మరాఠి విజయలక్ష్మి, కందుకూరి ప్రకాష్, ఆరె శ్రీనివాస్, ముత్తినేని తిరుమలేష్, సజ్జనం మనోహర్ కార్యదర్శి శ్రీధర్ గౌడ్, కోశాధికారి మధు సోమేశ్వరి, స్థానిక నాయకులు చేకూరి మల్లేశం, నిలిగొండ మత్స్యగిరి, మాసిరెడ్డి, ఏశబోయిన రమణ, బీసు మధు , టంగుటూరి వెంకన్న, వంగాల శ్రీనివాస్, బద్దం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








# రాజన్నగూడెంలో సబ్ రేషన్ షాప్ ప్రారంభం...

మోత్కూరు, జనవరి 07(వార్త వేదిక సూర్య):
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న రాజన్నగూడెం ప్రజలు ప్రతి నెల రేషన్ సరుకులు తీసుకోవడం కోసం 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న మోత్కూరు పట్టణానికి వచ్చి తీసుకెళ్తున్నారు.. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దృష్ట్యా స్థానికుడు జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ ఇటీవల జిల్లా కలెక్టర్ హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లడంతో. రాజన్న గూడెం గ్రామానికి రేషన్ సబ్ సెంటర్ షాప్ మంజూరు చేశారు. ఈ సబ్ బిరేషన్ షాప్ ను. బుధవారం నాడు తహసీల్దార్ పి. జ్యోతి ప్రారంభించారు. రేషన్ సరుకులు కోసం తాము మోత్కూరుకు వెళ్లకుండా రేషన్ షాప్ మంజూరు కు కృషి చేసిన తహసిల్దార్ జ్యోతి, దాసరి తిరుమలేష్ లకు గ్రామస్తులు శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రేషన్ సరుకులు కోసం మోత్కూరు వెళ్లి తీసుకోవడానికి తాము ఎన్నో ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడ్డామని తమ సమస్యను పరిష్కరించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో 6 వార్డు మాజీ కౌన్సిలర్ వనం స్వామి, రేషన్ డీలర్ పద్మ, గ్రామస్తులు పేరాల గురునాథ్ రెడ్డి, భాషబోయిన బిక్షం,, మందడి నరేందర్ రెడ్డి, చల్ల యాదయ్య, సురేందర్ రెడ్డి, కొండకింది పురుషోత్తం రెడ్డి, కొంగరి ఐలయ్య, కొంగరి మల్లయ్య, కవిత, చలకాని పిచ్చమ్మ, బండారు సత్తమ్మ, స్వరూప, సూదగాని యాదమ్మ,,వెంకటమ్మ, గౌరమ్మ,, అనసూయ,, కమలమ్మ,,చంద్రమ్మ,, విజయమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలిలు రాజకీయంగా ఎదగాలి..

మోత్కూరు, జనవరి 07(వార్త వేదిక సూర్య):
రానున్న స్థానిక, మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలీలు పోటీ చేసి,రాజకీయంగా ఎదిగేందుకు మొగ్గు చూపాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతక్రింది శ్రీధర్, కార్యదర్శి బింగి వైకుంఠం కోశాధికారి శ్రీరామ్ సత్తయ్యలు కోరారు. బుధవారం నాడు మోత్కూరు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పద్మశాలి సంఘం.మండల కార్యాలయంలో ఆ సంఘం నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పోచం బిక్షపతి, మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గుండు ప్రసాద్, కార్యనిర్వాహక అధ్యక్షుడు నల్ల యాదగిరి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచం జగన్నాథం,చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మి నర్సయ్య, మంచే గోవర్ధన్,జిల్లా రవి, పసునూరి చంద్రయ్య,ఆనబత్తుల వెంకన్న, తాటి లక్ష్మణ్,కృష్ణయ్య, రాకేష్, కనకసేన,గంజి గోవర్ధన్, బొల్లం చంద్ర శేఖర్,చిలుక రాములు, చింతకింది సోమరాజు, ఏలూరి మత్స్య గిరి, జిల్లా యాదగిరి, పులిపాటి రమేష్,చిట్టిపోలు శంభులింగం, అంబదాసు,వీరస్వామి తదితరులుపాల్గొన్నారు..





# పాలడుగులో లారీ బీభత్సం
# తప్పిన ప్రాణాపాయం...

మోత్కూరు, జనవరి 07(వార్త వేదిక సూర్య):
మండలంలోని పాలడుగు గ్రామంలో బుధవారం నాడు ఓలారీ బీభత్సం సృష్టించింది. పిడిఎఫ్ బియ్యం సరఫరా చేస్తున్న లారీ(ఏపీ 20 టిబి 3123) డ్రైవర్ మద్యం మత్తులో, తీవ్ర అజాగ్రత్తగా వాహనాన్ని నడపడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామస్తుల తెలిపిన ప్రకారం, డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నడపడంతో నియంత్రణ కోల్పోయి, అదుపుతప్పిన లారీ గ్రామ రహదారి వెంట ఉన్న భారీ గేట్లను, సోలార్ లైట్ల స్తంభాలను బలంగా ఢీకొట్టింది. అంతటితో ఆగకుండా దాదాపు అర కిలోమీటర్ మేర అతివేగంగా దూసుకెళ్లడంతో గ్రామస్తులు ఒక దశలో భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో రహదారి వెంట ఉన్న బారిగేట్లు, సోలార్ స్తంభాలు పూర్తిగా ధ్వంసమైయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఆ మార్గంలో వాహనాల రాకపోకలు పాదచారులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రాణాపాయం తప్పింది. ఒకవేళ జనసంచారం ఉండి ఉంటే ఘోరమైన ప్రాణనష్టం జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మద్యం తాగి వాహనం నడిపే డ్రైవర్లపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సమాచారం అందుకున్న మోత్కూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# రాష్ట్రపతి సమక్షంలో కూచిపూడి నృత్య ప్రదర్శనకు బడుగు నిఖిత ఎంపిక

భూదాన్ పోచంపల్లి, జనవరి 07(వార్త వేదిక సూర్య):
హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది లో భాగంగా త్వరలో ఏర్పాటు చేసే సమావేశంలో రాష్ట్రపతి ముందు తన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రదర్శించేందుకు పోచంపల్లికి చెందిన కుమారి బడుగు నిఖితకు అవకాశం దక్కింది. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ లో జరుగుతున్న రిహార్సల్స్



కార్యక్రమంలో ఆమె ప్రదర్శించిన అద్భుతమైన కూచిపూడి నృత్య కేళి విన్యాసాన్ని ప్రత్యక్షంగా ఢిల్లీ నుంచి రాష్ట్రపతి అధికార ఘనం చూసి ప్రశంసిస్తూ అవకాశం ఇస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపినట్లు ఆమె తండ్రి బడుగు శివశంకర్ తెలిపారు. గతంలో కళాకారిణి కుమారి నిఖిత అనేక వేదికల పైన ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి ప్రముఖుల చేత ప్రశంసలు పొందింది.






# జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీనివాస్

మోత్కూరు, జనవరి 07(వార్త వేదిక సూర్య):
యాదాద్రి భువనగిరి డీసీపీ నుంచి ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆకాంక్ష్ యాదవ్‌ను బుధవారం నాడు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసినట్లు టీ.ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బందెల శ్రీనివాస్ మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ భాగస్వాములై కోరారని, అందుకు తాము సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట యువజన సంఘం మండల అధ్యక్షులు కూరెళ్ళ సందీప్ ఉన్నారు.

# అభాగ్యుల హస్తం : సీఎంఆర్ఎఫ్ నేస్తం

మోత్కూరు, జనవరి 07(వార్త వేదిక సూర్య):
మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన బొంత ఆశయ్య (35) గత 15 ఏళు ్లగా న్యూమోనియా,ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ వ్యాధితో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆశయ్య స్థానికుల సహకారంతో ఇటీవల తుంగతుర్తి



శాసనసభ్యులు మందుల సామేల్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే వైద్య ఖర్చుల నిమిత్తం 2,50000(రెండున్నర లక్షల) రూపాయలకు సంబంధించిన ఎల్.ఓ.సి.ని మంజూరు చేయించి బాధితునికి ఎల్.ఓ.సి. చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ అభాగ్యులకు అండగా ఉండటమే తన ప్రధాన లక్ష్యమన్నారు. పేద ప్రజలు ఏలాంటి ఇబ్బందులు వచ్చినా తన దృష్టికి తీసుకురావచ్చునని పేర్కొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం ప్రజలు ఎయిమ్స్ ఆసుపత్రిని ఉపయోగించుకోవాలి

మోత్కూరు, జనవరి 07(వార్త వేదిక సూర్య):
జిల్లా ప్రజలు మెరుగైన వైద్యం కోసం బీబీనగర్‌లో ఉన్నట్టువంటి ఎయిమ్స్ ఆసుపత్రిని ఉపయోగించుకోవాలని తెలంగాణ నర్సింగ్ సమితి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కురుమేటి గోవర్ధన్ బుధవారం నాడు మోత్కూరులో విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు, వివిధ సమస్యలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఈ ఆసుపత్రిలో ప్రతిభావంతమైన డాక్టర్లు,నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు ఉన్నారని, ప్రైవేట్ ఆసుపత్రులలో వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేసుకోవద్దని సూచించారు. అదేవిధంగా రక్త పరీక్షలు, అత్యాదునిక పరికరాలు సౌకర్యాలు ఉన్నాయని, రక్తం నమూనా చేసే ప్రతిభావంతమైన ల్యాబ్ టెక్నీషియన్లు ఉన్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలో లక్షల వృధా చేసుకోకుండా తక్కువ డబ్బులతో చికిత్స పొంది తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు.

# ప్రధానోపాధ్యాయులకు పలువురు సన్మానం...

మోత్కూరు, జనవరి 07(వార్త వేదిక సూర్య):
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో.ఇటీవల బాధ్యతలు చేపట్టిన దేవినేని అరవిందరాయుడు కు బుధవారం నాడు ఆయన కార్యాలయంలో పలువురు



సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, ప్రజాభారతి ఉపాధ్యక్షులు ఇండ్ల రాంప్రసాద్, ప్రజాభారతి సాహితీ సంస్థ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు తౌర్ర ఉప్పలయ్య, మర్రి జయశ్రీ, పి ఆర్. టియు రాష్ట్ర నాయకులు ధర్మారపు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.






## నాంచారిపేట నూతన సర్పంచ్‌కి సన్మానం

**మోటకొండూర్, జనవరి 07 (వార్త వేదిక సూర్య):** మోటకొండూర్ మండలం నాంచారి పేట గ్రామ సర్పంచిగా ఎన్నికైన బెల్లి మల్లేష్ ను బిజెపి రాష్ట్ర నాయకులు సికింద్రాబాద్ జిల్లా మహంకాళి వైస్ ప్రెసిడెంట్ కందడి నాగేశ్వర్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత గ్రామమైన నాంచారి పేటలో యువతకు రాజకీయంగా ప్రాధాన్యతనిస్తూ అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపించుకున్న గ్రామ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంది వెంకట్ రాంరెడ్డి మండల వైస్ ప్రెసిడెంట్ పైళ్ల దయాకర్ రెడ్డి ముస్కు పుల్లారెడ్డి బచ్చే పర్వతాలు పీసరి మల్లారెడ్డి పోతగాని వెంకటేశ్వర్లు పైళ్ళ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సీజన్ 3 క్రీడలకు ఎస్సై తేజం రెడ్డిని ఆహ్వానించిన సుద్దాల యూత్

**గుండాల, జనవరి 07 (వార్త వేదిక సూర్య):** గుండాల మండలం సుద్దాల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వాలీబాల్, కబడ్డీ క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ క్రీడోత్సవాలకు గుండాల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. తేజం రెడ్డిని ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా సుద్దాల యూత్ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా యూత్ కమిటీ ప్రతినిధులు యమగాని బాలు గౌడ్, తుంగ నరేష్‌లు ఎస్సై తేజం రెడ్డికి అధికారిక ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. గ్రామ యువత ఐక్యతతో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచాలనే ఉద్దేశంతో ఈ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నామని యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహాన్ని పెంచుతాయని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని వారు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామస్తులందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యమగాని బాలు గౌడ్, తుంగ నరేష్ తోటకూరి రమేష్ కోలా అశోక్ యమగాని నిరంజన్ తుంగ మధు,తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ షాపులో ఆకస్మిక తనిఖీ చేసిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జనవరి 07 (వార్త వేదిక సూర్య):** సీతాఫలమండి వెల్ఫేర్ సెంటర్ వద్ద ఉన్న రేషన్ షాపులో కార్పొరేటర్ హేమ సామల ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజలకు సరైన నాణ్యతతో నిత్యావసర వస్తువులు అందుతున్నాయా లేదా అనే అంశంపై రిజిస్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా బియ్యం, గోధుమలు, తదితర సరుకుల బరువు, నాణ్యత, నిల్వ పరిస్థితులను పరిశీలించారు. రేషన్ దుకాణంలో ధరల పట్టిక, స్టాక్ రిజిస్టర్, పంపిణీ రిజిస్టర్‌లను తనిఖీ చేసి, ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగావ్యవహరించాలని ఆదేశించారు. ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న రేషన్ సరుకులు ప్రతి లబ్ధిదారుడికి పూర్తిస్థాయిలో అందాల్సిందేనని పేర్కొన్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ నాయకులు మల్లూరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఏసీపీ శ్రీనివాస్, సీఐ యాదవ్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ ఎస్సీ హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధులు

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 07 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ టి. శ్రీనివాస్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎమ్. యాదవ్‌లను జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ (జాతీయ విద్యా విభాగం కమిటీ)




సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో అధికారులను కలిసిన కమిటీ సభ్యులు, వారికి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. బాధ్యతలు చేపట్టిన అధికారులకు శుభాకాంక్షలు తెలుపుతూ, సామాజిక హక్కుల పరిరక్షణలో మరియు చట్టబద్ధమైన సహాయ సహకారాల అందించడంలో అండగా ఉండాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో జాతీయ విద్యా విభాగం అధ్యక్షులు దళిత రత్న పచ్చా శ్రీనివాస్, జాతీయ ప్రధాన కార్యదర్శి దళిత రత్న డా. వేము వందనం, జాతీయ ఉపాధ్యక్షులు కె.నారాయణ, మరియు రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







## అధికారుల పని తీరుపై కన్నెర్ర చేసిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు

- కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారిని గుర్తించి చర్యలు
- కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందిగా మారిన కాంగ్రెస్ ఇంటి దొంగలు
- సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ఇంటి దొంగలే కారణం
- కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన ఇంటి దొంగలను తక్షణమే పార్టీ నుంచి తొలగించాలి
- జడ్పీటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి
- ఫ్లెక్సీలు తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం
- మాజీ జెడ్పీ చైర్మన్ అనిత హరినాద్ రెడ్డి, మహేశ్వరం మాజీ ఎంపీపీ రఘుమా రెడ్డి

**మహేశ్వరం, జనవరి 07(వార్త వేదిక సూర్య):** మహేశ్వరంలో ఉన్న అధికారులు పని తీరుపై మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెర చేశారు. మహేశ్వరం మండల కేంద్రంలో రఘుపతి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షులు ఎన్నిక కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ అనిత హరినాద్ రెడ్డి, మహేశ్వరం మాజీ ఎంపీపీ రఘుమా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరంతో పాటు వివిధ గ్రామాలలో గెలవాల్సిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఓటమికి కారణం కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులే వెన్నుపోటు పొడిచారని కాంగ్రెస్ పార్టీ నమ్మిన బంటు అంటూ నాయకులు అమ్ముడుపోయారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మహేశ్వరం లో ఉన్న అధికారులు ఎవరు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాట వినడం లేదని అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ ఆ లేక టిఆర్ఎస్ అర్థం కావడంలేదని రఘుమారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు రికార్డు ఎవరు అనుకూలంగా పనిచేయడం లేదని మహేశ్వరంలో ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని వాటిని తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని అధికారుల నిర్లక్ష్యాన్ని వెంటనే కలెక్టర్ తో మాట్లాడి వారిపై చర్యలు తీసుకునే విధంగా చేస్తానని రఘుమారెడ్డి అన్నారు. కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా సర్పంచ్ ఎన్నికలు అమ్ముడు పోయారని అందుకే సర్పంచ్ ఎన్నికలు గెలవాల్సిన కాంగ్రెస్ పార్టీ గెలవక టిఆర్ఎస్ పార్టీ ఇతర పార్టీ సర్పంచులు గెలిచారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కచ్చితంగా కాంగ్రెస్ పార్టీలో ఇంటి దొంగలు ఉన్నారని వారు ఎవరో గుర్తించి వారిని పార్టీ నుంచి తొలగించాలని ఆయన అధిష్టానాన్ని కోరారు. ముందుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఇంటి దొంగలను తొలగించి రాబోయే ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసే గెలుపు కోసం ఎత్తులకు పై ఎత్తులు వేసి కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని రఘుమా రెడ్డి కోరారు.

కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎన్నిక ఎటు తేలేకపోవడంతో వాయిదా పడింది. ముఖ్యంగా అధ్యక్ష రేసులో చాలామంది ముందుకు రావడంతో ఫైనల్‌గా ఆరుగురు పేర్లను అధిష్టానానికి పంపించారు. మహేశ్వరం నుండి కాకి ఈశ్వర్, కూన యాదయ్య, అమీర్పేట నుండి ఆవుల యాదయ్య, తుమ్మలూరు నుండి మద్ది కరుణాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, ఉప్పుగడ్డ తండా నుండి రాజు నాయక్ పేర్లను కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి పంపించారు అందులో ఎవరో ఒకరు పేరు అధిష్టానం నిర్ణయిస్తుందని అన్నారు. నిర్ణయించిన వ్యక్తికి అందరూ సహకరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారు లాజర్,

మాజీ జెడ్పీ చైర్మన్ అనిత హరినాద్ రెడ్డి,మహేశ్వరం మాజీ ఎంపీపీ రఘుమా రెడ్డి, మాన్ సాన్ పల్లి మల్లేష్ యాదవ్, ఒత్తుల రఘుపతి, కాకి ఈశ్వర్, ఆవుల యాదయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య, కర్ణాకర్ రెడ్డి , ప్రశాంత్ రెడ్డి, సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఓడిపోయిన సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## పర్యావరణ రక్షణకు విద్యార్థులే దిశానిర్దేశకులు

- మండల విద్యా అధికారి శంకర్ రాథోడ్
- రాజేంద్రనగర్‌లో 'వేస్ట్ టూ వెల్త్' ప్రదర్శనకు విశేషా స్పందన
- చిన్నారుల సృజనాత్మకతకు అద్దం పట్టిన పర్యావరణ అవగాహన కార్యక్రమం
- చిన్న వయసులో పెద్ద ఆలోచనలు 'వేస్ట్ టూ వెల్త్'లో ఆకట్టుకున్న నమూనాలు

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 07 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండల స్థాయి 'వేస్ట్ టూ వెల్త్' (వ్యర్థ పదార్థాలతో సృజనాత్మక వస్తువుల తయారీ) ప్రదర్శన బుధవారం గణేష్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పర్యావరణ అవగాహనతో పాటు సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది.మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొని సుమారు 60 రకాల వినూత్న నమూనాలను రూపొందించి ప్రదర్శించారు. వ్యర్థ ప్లాస్టిక్, పాత ఇనుము వస్తువులు, బాటిళ్లు, కార్డ్‌బోర్డ్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఉపయోగించి తయారు చేసిన ఈ నమూనాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ, "విద్య అనేది పుస్తకాలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే దిశగా సాగాలి. వ్యర్థాలను తిరిగి వినియోగించి ఉపయోగకరమైన వస్తువులుగా మార్చడం విద్యార్థుల ఆలోచనా శక్తికి నిదర్శనం. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ తరానికి పర్యావరణ పరిరక్షణపై స్పష్టమైన అవగాహన కల్పిస్తాయి" అని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనకు జిల్లా సైన్స్ అధికారి వై. శ్రీనివాస్ రావు, స్టేట్ ఎన్జీఓ కో-ఆర్డినేటర్ రాధిక న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి విద్యార్థుల ప్రతిభను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. పోటీల్లో అత్తాపూర్ జడ్పీ హెచ్ఎస్ విద్యార్థులు బి. గణేష్, ఎన్. కౌషిక్ రూపొందించిన హ్యాండ్ మేడ్ వాషింగ్ మెషిన్




నమూనాకు ప్రథమ బహుమతి దక్కింది. శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు రాం ఆషిఫ్, కే. నరేష్ రూపొందించిన రోబో నమూనా ద్వితీయ బహుమతి సాధించింది. గణేష్ నగర్ జడ్పీ హెచ్ఎస్ విద్యార్థులు బి. భరత్, వై. అఖిల్ రూపొందించిన స్టెతస్కోప్ నమూనాకు తృతీయ బహుమతి లభించింది. అలాగే రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సి. హెచ్. సింధూజ, కే. జస్విక (మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్స్) మరియు శ్రీ మేధా హై స్కూల్ విద్యార్థులు రుచిత, స్వాతి (వేస్ట్ బాటిల్‌తో తయారు చేసిన ప్లాంటెడ్ డాల్) ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. పోటీల్లో అత్తాపూర్ జడ్పీ హెచ్ఎస్ విద్యార్థులు బి. గణేష్, ఎన్. కౌషిక్ రూపొందించిన హ్యాండ్ మేడ్ వాషింగ్ మెషిన్ నమూనాకు ప్రథమ బహుమతి దక్కింది. శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు రాం ఆషిఫ్, కే. నరేష్ రూపొందించిన రోబో నమూనా ద్వితీయ బహుమతి సాధించింది. గణేష్ నగర్ జడ్పీ హెచ్ఎస్ విద్యార్థులు బి. భరత్, వై. అఖిల్ రూపొందించిన స్టెతస్కోప్



నమూనాకు తృతీయ బహుమతి లభించింది. అలాగే రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సి. హెచ్. సింధూజ, కే. జస్విక (మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్స్) మరియు శ్రీ మేధా హై స్కూల్ విద్యార్థులు రుచిత, స్వాతి (వేస్ట్ బాటిల్‌తో తయారు చేసిన ప్లాంటెడ్ డాల్) ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. మాధవి, ఉపాధ్యాయులు వి.జె. లక్ష్మి బాయ్, టీ. మద్దివేటి, ఎస్. విజయలక్ష్మి, డి. జోస్నా, వి. విజయ కుమారి, పి. జ్యోతి గౌడ్, డి. మమత, సి.కే. అశ్విని, విమల, కరుణాకర్, వాణితో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నందిగామ మండలంలో ఏసీబీ వల

- **లంచం కేసులో ముగ్గురు అధికారులు అరెస్ట్**

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 07 (వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా శాద్‌నగర్ డివిజన్ పరిధిలోని నందిగామ మండలంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు భారీగా లంచం తీసుకుంటూ ముగ్గురు ప్రభుత్వ అధికారులను పట్టుకున్నారు. 7 జనవరి 26 బుధవారం న నందిగామ మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (ఎంపీడీఓ) పొన్న సుమతి (ఏఓ-1), నందిగామ మండల పంచాయతీ ఆఫీసర్ (ఎంపీఓ) వద్యావత్ తేజ్ సింగ్ (ఏఓ-2) లు, ఎడులపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ అవుల చెన్నయ్య (ఏఓ-3) ద్వారా ఫిర్యాదుదారుని నుంచి లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఫిర్యాదుదారుడు నాలుగు ప్లాట్లకు ఇంటి నిర్మాణ అనుమతులు (హౌస్ బిల్డింగ్ పర్మిషన్) పొందేందుకు దరఖాస్తు చేసి, అవసరమైన ఫీజు చెల్లించినప్పటికీ, అధికారిక అనుకూలత కోసం మొత్తం రూ. 2,50,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఇప్పటికే రూ. 1,50,000 లంచాన్ని ఏఓ-3 ద్వారా స్వీకరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.




మిగిలిన లంచం మొత్తంలో భాగంగా రూ. 1,00,000 తీసుకుంటున్న సమయంలో ఏసీబీ రంగారెడ్డి రేంజ్ అధికారులు ఏఓ-3ను పట్టుకున్నారు. ఈ లంచం మొత్తం ఏఓ-3 వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో ముగ్గురు అధికారులు తమ విధులను అక్రమంగా, నిజాయితీ లేకుండా నిర్వర్తించి అనుచిత లాభం పొందినట్లు ఏసీబీ పేర్కొంది.

ఈ నేపథ్యంలో ఏఓ-1 నుంచి ఏఓ-3 వరకు ముగ్గురినీ అరెస్ట్ చేసి, నాంపల్లి లోని ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి ఫర్ ఎస్పీఈ ఉ ఏసీబీ కేసులు న్యాయస్థానం ముందు హాజరు పరచనున్నారు. కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచుతున్నట్లు అధికారులు తెలిపారు. లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయండి ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం డిమాండ్ చేసినట్లయితే ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని అధికారులు సూచించారు. అలాగే ఏసీబీ తెలంగాణను వాట్సాప్: 9440446106

ఫేస్‌బుక్: తెలంగాణ ఏసీబీ ఎక్స్ (మాజీ ట్విట్టర్): ఏతెలంగాణాసీబీ ద్వారా కూడా సంప్రదించవచ్చు. ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రముఖ ప్రజా ప్రదేశాల్లో ఏసీబీ క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసినట్లు, ఫిర్యాదు దారుల పేరు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఏసీబీ స్పష్టం చేసింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ఆయుష్‌లో పరిశుభ్రత పచ్చదనం

**నల్లగొండ, జనవరి 7 (వార్తా వేదిక సూర్య):**
ప్రభుత్వ ఆయుష్ డిపార్ట్మెంట్లో బుధవారం ఆయుర్వేదం,హోమియో, యూనాని ఆద్వర్యంలో పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. యునాని, ఆయుష్, ఆయుర్వేదిక్ సెంటర్ ప్రాంతాలలో పిచ్చి మొక్కలను తొలగించారు. చెత్తా చెదారం తీసివేసి శుభ్ర పరిచారు. అనంతరం ఆయా విభాగాల ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ నరసింహారావు,సీనియర్ మెడికల్ ఆఫీసర్ సుహాసిని మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించడం ద్వార రోగులకు ఆరోగ్యం,ఆహ్లాదం అందించవచ్చున్నారు. నాటిన మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డిపార్టుమెంట్ డీపీఎం కె. కళ్యాణ్, డాక్టర్ రుచిత , వైద్య సిబ్బంది విజయలక్ష్మి, మెర్సీ, యోగ శిక్షకులు సింగం ప్రవీణ్, జ్యోతి, శివ, మంజునాథ్, శ్రీ వాణి, కో మల, వైష్ణవి, సక్కుబాయి పాల్గొన్నారు.

## కార్పొరేటర్ డా. హేమ సామలను కలిసిన జిహెచ్ఎంసి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులు

**సికింద్రాబాద్, జనవరి 07 (వార్త వేదిక సూర్య):**
కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ను బుధవారం జిహెచ్ఎంసి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిఈ మాధవి, ఏ ఈ వేణు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మేడిబావిలో స్ట్రామ్ వాటర్ లైన్ హెవీ వెకిల్స్ పోవడం వల్ల విరిగింది అని కార్పొరేటర్ దృష్టికి వచ్చిన వెంటనే అధికారులతో కలిసి పరిశీలించారు వెంటనే స్ట్రామ్ వాటర్ లైన్ పునర్మించాలని అధికారులను ఆదేశించారు.







అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు అనంతరం మేడ బావిలో భీమ్ సింగ్ అనే వ్యక్తికి గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడు తుంటే స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చిన వెంటనే ఆమె భీమ్ సింగ్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యం గురించి ఆరా తీశారు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నట్లు బీమ్ సింగ్ తెలిపారు వెంటనే చికిత్స కోసం నిమ్స్ అధికారులతో మాట్లాడుతామని వైద్యం చేయిస్తామని హామీ ఇచ్చారు బీమ్ సింగ్ కూతురు ఉండగా ఆమెకు ధైర్యం నింపి ఏదైనా సమస్య ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో డి ఈ మాధవి, ఏ ఈ వేణు ,ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గారి వ్యక్తిగత సహాయకులు గోపాల్,బి అర్ ఎస్ నాయకులు మల్లూరి అనిల్, జహంగీర్, తదితరులున్నారు.

## నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

**- పానగంటి మహేష్ గౌడ్ డిమాండ్,**

**మాట ఇచ్చి మరిచిపోయిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**అసెంబ్లీ సాక్షిగా ప్రకటన చేయకుంటే ఉద్యమం తప్పదు**

**నాంపల్లి, జనవరి 07(వార్త వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం పాత తాలూకా కేంద్రమైన నాంపల్లిని వెంటనే రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని, అలాగే బస్ డిపోను ఏర్పాటు చేయాలని బీజేవైఎం (ఃఏజఓ) రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం నాంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1982లోనే తాలూకా కేంద్రంగా ఉన్న నాంపల్లి, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే దీనిని రెవెన్యూ డివిజన్‌గా మార్చడం అనివార్యమని ఆయన పేర్కొన్నారు. గతంలో రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో ప్రజలు 27 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు మునుగోడు ఉప ఎన్నికల సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వయంగా నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా మారుస్తానని హామీ ఇచ్చారని, కానీ రెండు సంవత్సరాలు గడిచినా ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని మహేష్ గౌడ్ విమర్శించారు. ఇచ్చిన మాటను విస్మరించడం మండల ప్రజలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లోనే నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించి, మండల ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించకుంటే, మళ్ళీ సాధన సమితిని కలుపుకొని పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని ప్రారంభిస్తామని అన్నారు.

# జిల్లాలో దొంగతనాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

**తరచూ దొంగతనాలకు పాల్పడుతున్న అలవాటైన నేరస్తులకు కఠిన హెచ్చరిక : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ, జనవరి 7 (వార్తా వేదిక సూర్య):**
జిల్లా పరిధిలో ఇటీవల కాలంలో తరచూ దొంగతనాలు, చోరీలు, చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల చోరీలు, ఇళ్లలో చోరీలు వంటి నేరాలకు పాల్పడుతున్న అలవాటైన నేరస్తులపై జిల్లా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించనున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. జిల్లాలో గతంలో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులందరిని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రానికి హాజరు పరచి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించి, నేరాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో నేరాలను మానుకొని,సమాజంలో గౌరవప్రదమైన, చట్టబద్ధమైన జీవితం గడపాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో నేరాలకు అలవాటు పడిన వ్యక్తుల కదలికలపై పోలీస్ శాఖ ఇప్పటికే ప్రత్యేక నిఘా బృందాలు, నైట్ పెట్రోలింగ్ టీములు, సీసీటీవీ నిఘా వ్యవస్థల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా తరచూ నేరాలకు పాల్పడుతున్న నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, అనుమానితులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. తరచూ నేరాలకు పాల్పడుతున్న నిందితులు తమ ప్రవర్తనను వెంటనే మార్చుకోకపోతే, ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (పి డి యాక్ట్), రౌడీషీట్‌లు, బైండోవర్ కేసులు, కఠిన చట్టాల కింద అరెస్టులు మరియు రిమాండ్ వంటి చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కఠినంగా హెచ్చరించారు.

ప్రజల ఆస్తి, ప్రాణ భద్రతలకు ముప్పుగా మారే నేరస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.అలాగే, దొంగతనాలకు పాల్పడే ముఠాలు, తిరుగుబాటు నేరస్తులు, అంతర్రాష్ట్ర నేరస్తులపై ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి వారి నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు కూడా తమ ఇళ్ల వద్ద భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, పొరుగువారితో సమన్వయం ఉంచాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు కనిపిస్తే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు వెంటనే సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, నేరాల పై జీరో టాలరెన్స్ విధానంతో పని చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. దొంగతనాలకు పాల్పడుతున్న వారు సత్ప్రవర్తనతో నేరాలను మానుకొని ఉపాధి మార్గాల వైపు అడుగులు వేయాలని, అలాంటి వారికి పోలీస్ శాఖ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు.

## సుంకిశాలలో ఘనంగా గ్రామసభ
# పాఠశాల అభివృద్ధికి సర్పంచ్ కీలక హామీలు

**- సుంకిశాల గ్రామ సర్పంచ్ కలకొండ దుర్గయ్య**

**నాంపల్లి జనవరి 07(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా నాంపల్లి మండలం లోని సుంకిశాల గ్రామ పంచాయతీ కార్యాలయం వేదికగా బుధవారం గ్రామ సర్పంచ్ కలకొండ దుర్గయ్య అధ్యక్షతన గ్రామసభను అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ జరిగిన ఈ సభలో ప్రజల సమస్యలు, సలహాలను స్వీకరించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రజల నుంచి వచ్చిన సూచనల మేరకు వివిధ పనులకు సంబంధించి తీర్మానాలు చేయడం జరిగింది. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు గ్రామసభ అనంతరం పాలకవర్గ సభ్యులతో కలిసి సర్పంచ్ స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు అక్కడ నెలకొన్న పరిస్థితులను పరిశీలించిన క్రమంలో అన్ని తరగతుల పిల్లలకు ఒకే గదిలో పాఠాలు బోధిస్తున్నామని, దీనివల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు సమస్య తీవ్రతను గుర్తించిన సర్పంచ్ దుర్గయ్య స్పందిస్తూ వారం రోజుల్లోనే అదనపు క్లాస్ రూమ్ ఏర్పాటు చేస్తామని అక్కడికక్కడే హామీ ఇచ్చారు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సొంత నిధులతో విద్యార్థులకు పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ సర్పంచ్ ఒక ఉదార నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం అందించే గుడ్లతో పాటు, తన సొంత నిధులతో వారానికి ఒకరోజు విద్యార్థులకు చికెన్ భోజనం వడ్డిస్తామని ఆయన ప్రకటించారు. సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో

ఉప సర్పంచ్ మద్ది రజిత, పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు నేతల మౌనిక, కలకొండ అరవింద్, ఎరుకల సునీత, జింకల రమ్య కాంగ్రెస్ పార్టీ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, అన్ని శాఖల అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.








# నాంపల్లిలో గెజిటెడ్ ఉద్యోగుల స్థలంలో అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్

**నంపల్లి, జనవరి 07(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని గెజిటెడ్ అధికారుల నివాస సముదాయం కోసం కేటాయించిన స్థలంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే అడ్డుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) డిమాండ్ చేసింది ఈ మేరకు బుధవారం టీఎస్‌యూటీఎఫ్ నాంపల్లి మండల శాఖ నాయకులు గ్రామ సర్పంచ్‌కు వినతి పత్రం అందజేశారు నాంపల్లి శివారులోని ఎస్బీఐ బ్యాంకు ఎదురుగా ఉన్న సర్వే నంబర్ 498లో 366 మంది గెజిటెడ్ ఉద్యోగుల భవన సముదాయం కోసం స్థలాన్ని కేటాయించారు. అయితే, గత కొంతకాలంగా ఈ స్థలంలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా నిర్మాణ పనులు చేపడుతున్నారని సంఘం నాయకులు ఆరోపించారు గతంలో కూడా ఈ అక్రమ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవో లకు ఫిర్యాదు చేయడంతో, అధికారులు స్పందించి పనులను నిలిపి




వేయించారని వారు గుర్తు చేశారు.

అయితే, అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ మళ్లీ ఇప్పుడు యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి ఈ నిర్మాణాలను నిలిపివేయాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న, ఉపాధ్యక్షులు పర్లేదు వెంకటయ్య,కొండమీది కృష్ణవేణి, కోశాధికారి రాసమల్ల శ్రవణ్ కుమార్,మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు. దీనిని మీ వార్తా పత్రిక లేదా సోషల్ మీడియా వేదికల్లో ఉపయోగించుకోవచ్చు. మీకు ఇందులో ఏవైనా మార్పులు కావాలంటే చెప్పగలరు.

# డివిజన్ ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

**- నియోజకవర్గం ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 07 (వార్త వేదిక సూర్య):**
రాజేంద్ర నగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్‌లోని నేతాజీ నగర్, శ్రీరామ్ నగర్‌లలో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు పనులను రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు హైదరాబాద్ మహానగర తాగునీటి, మురుగునీటి సరఫరా మండలి అధికారులతో పాటు బస్తీ నాయకులు, కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు.

అదేవిధంగా వెంకటేశ్వర కాలనీలో దెబ్బతిన్న సిమెంట్ కాంక్రీట్ రోడ్డు పరిస్థితిని పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న, ప్రారంభ దశలో ఉన్న మిగిలిన పనులపై కూడా పర్యటించి, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, నిర్ణీత కాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నాణ్యతలో లోపాలు ఉంటే సహించబోమని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. డివిజన్ పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే, అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, జోగి రవి, నెలుట్ల జగన్, రామ రావు, అదిముల చంద్రశేఖర్, బబ్లూ, ఎన్ను శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గుర్రం శంకర్, దినకర్, హరీష్, ప్రసాద్, చెన్న బసవన్న, బాలకృష్ణ, మున్సిపల్ పనుల పరిశీలకుడు రాహుల్, జవాన్ సురేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చైనా మాంజాను నిషేధించాలి

**ప్రగతిశీల యువజన సంఘం
జిల్లా కోశాధికారి పగడాల శివ డిమాండ్**



**భూదాన్‌పోచంపల్లి,జనవరి07(వార్తవేదిక సూర్య):**
సంక్రాంతి పండుగ సందర్భంగా ఎగరవేసే గాలిపటాలకు చైనా మాంజా వినియోగించడం ప్రమాదకరమని, ప్రభుత్వం తక్షణమే చైనా మాంజాను నిషేధించాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కోశాధికారి పగడాల శివ డిమాండ్ చేశారు. బుధవారం భూదాన్ పోచంపల్లి లో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో శివరాం జనరల్ స్టోర్ లో సర్వే చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలిపటాలు ఎగరవేసేందుకు వినియోగించే చైనా కనిపించని పదునైన కత్తి లాంటిదని ,ద్విచక్ర వాహనదారులు , ఆకాశంలో విహరించే వన్యప్రాణ పక్షులకు ప్రాణాంతకంగా మారుతుందని అన్నారు. గాలిపటాలు ఎగురవేసి సమయంలో రోడ్డుకు ఈ దారం అడ్డుగా ఉంటే ఆ దారిలో ప్రయాణించి ద్విచక్ర వాహనదారులు మెడకు చుట్టుకొని ప్రాణాలు పోయి పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చైనా మాంజాను విక్రయించిన ఆ షాపును సీజ్ చేసి యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ పట్టణ నాయకులు పోతగల్ల నరసింహ ,కొత్త బాబు యాదవ్, నోముల వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు .

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## జానపద వృత్తి కళాకారుల
# సమస్యల పరిష్కారంకై చలో కలెక్టరేట్

**పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు**



**భువనగిరి, జనవరి 07(వార్త వేదిక సూర్య):** కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం అని పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. బుధవారంరోజునా భువనగిరి సుందరయ్య భవనం లో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యులు దేశపాక రవి అధ్య క్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యాలు, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కళాకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. కళాకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చి నెలలు గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిన విధంగా ఉన్నది. వృత్తి కళాకారులకు 5వేల,రూపాయలు పింఛన్, ఇళ్ల స్థలాలు , ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఫిబ్రవరి, చివరి వారంలో ఈ జిల్లాలో ఉన్నటువంటి జానపద వృత్తి కళాకారుల గ్రామీణ సర్వే నిర్వహించి సర్వేలో వచ్చిన సమస్యల పరిష్కారంకై చలో కలెక్టరేట్ నిర్వహిస్తామని హెచ్చరించారు కళాకారులైనటు వంటి చిందు, యక్షగానం, కోలాటం, బాగోతం, భజన కళాకారులకు, ప్రభుత్వం గుర్తించి కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని లేనియెడల జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు కాలుకు గజ్జ కట్టి చేత డప్పు పట్టి భుజాన గొంగడి వేసి పాలకుల విధానాలను ఆటపాటల ద్వారా కళాకారులను సమీకరించి ప్రభుత్వ విధానాలను ఎండగడ తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షులు గుండు నరసింహ జిల్లా సహాయ కార్యదర్శి వడ్లకొండ బిక్షపతి జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ మధ్యబోయిన శివ నేలపట్ల శంకర్ చిట్యాల శ్రీమాన్ బండారి మనిషా ఈర్లపల్లి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భూమిని చదును చేసి ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ**






**భువనగిరి,జనవరి 07(వార్త వేదిక సూర్య):**

భువనగిరి పట్టణ శివారులోని 700 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని చదును చేసి ప్లాట్లు చేసి పేద ప్రజలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలను ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు.

బుధవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని పేద ప్రజలతో కలిసి బంజారాహిల్స్ నుండి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా జరిగిందని తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల సిపిఎం పట్టణ కమిటీ పోరాట ఫలితంగా 700 సర్వే నెంబర్లులో అధికారులు వచ్చి సర్వే నిర్వహించి 20 ఎకరాలు సీలింగ్ భూమిగా, 18 ఎకరాలు పట్టాగా మొత్తం 38 ఎకరాలు ఉన్నదని తెలియజేశారని అన్నారు. భూమిని చదును చేసి ప్లాట్లు చేసి పేద ప్రజలకు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందనిన్నారు. ఇండ్లు,ఇండ్ల స్థలాలు లేక కిరాయిలు కట్టలేక పేద ప్రజలు ఇక్కట్లు పడుతున్నారన్నారు. కిరాయి ఇంట్లో ఉంటూ ఇంట్లో ఎవరైనా మరణిస్తే ఇల్లు లేకపోతే ఆ బాధ వర్ణాతీతం అనిన్నారు. గత 20 సంవత్సరాలుగా పోరాటాల నిర్వహిస్తున్న పట్టా కాగితాలకే పరిమితమయ్యారు తప్ప ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించలేదని అన్నారు. ప్రజా పాలన అంటున్న ఈ ప్రభుత్వం కనీసం ప్రజల బాధలను అర్థం చేసుకునే పరిస్థితి లేదన్నారు. 700 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని చదును చేసి ప్లాట్లు చేసి పట్టణంలోని పేద ప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గుడిసేవాసుల భూపోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శ వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, వనం రాజు, సిపిఎం పట్టణ నాయకులు దండగిరి, కోటగిరి వీరబ్రహ్మం, కొత్త లక్ష్మయ్య, నరాల నరసింహ, పల్లెర్లగంగయ్య, గుడిసే వాసుల కమిటీ సభ్యులు దొడ్డి శంకర్, నారి కలమ్మ, అరుణ, స్రవంతి, మౌనిక, మంజుల, స్వామి, యాదగిరి, హేమలత, అంజయ్య పాల్గొన్నారు.

# సంక్రాంతి లోపు చేనేత రుణమాఫీ



**భూదాన్ పోచంపల్లి, జనవరి 07(వార్త వేదిక సూర్య):** సంక్రాంతి పండుగకి లక్ష రూపాయల చేనేత రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం చేయ నున్నదని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్ తెలిపారు. బుధవారం భూదాన్ పోచంపల్లిలోని చేనేత సహకార సంఘ భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకర్స్ అస్సూరెన్స్ కోసం రుణమాఫీ ఆలస్యం జరిగిందని తెలిపారు.

వడ్డీ విషయమై రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్య దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. యాదాద్రి జిల్లాలో 2300 మందికి గాను 19 కోట్ల 25 లక్షల రుణమాఫీ, భూదాన్ పోచంపల్లి లో 950 మంది చేనేత కళాకారులకు 7 కోట్ల 20 లక్షల రూపాయల రుణమాఫీ కానున్నదని తెలిపారు. కొందరు రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వదంతులను నమ్మవద్దని పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేనేత కార్మికులకు ఏలాంటి సంక్షేమ పథకాలు అందించడం లేదని, విమర్శించారు. చేనేత భరోసా, పొదుపు పథకం, వంటి పథకాల ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు , చేనేత సహకార సంఘం డైరెక్టర్లు సురపల్లి శ్రీనివాస్, గంజి అంజయ్య, చేనేత నాయకులు కడవేరు వెంక టేశం, వేముల పాండు, ఆ టిపాముల నాగేష్, సీత కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీని గాంధీ భవన్, జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లా నడిపారు

- రేవంత్ రెడ్డికి మెంటల్ డిజార్డర్
- అసెంబ్లీలో ఆన్ రికార్డులో సీఎం బూతులు మాట్లాడుతున్నారు.
- అసెంబ్లీ బీఆర్ఎస్ విప్ కె.పి.వివేకానంద


**హైదరాబాద్:** అసెంబ్లీ సమావేశాల్లో సభా హక్కులను ప్రభుత్వం ఉల్లఘించింది. ఆత్మస్తుతి పరనిందలాగా అసెంబ్లీ నడిచింది. పాలసీని ప్రకటించిన తర్వాత అసెంబ్లీలో చర్చ పెట్టారు. బిజినెస్ లేకుండా అసెంబ్లీ స్టార్ట్ అయింది. హడావిడిగా 13 బిల్లులు ఆమోదించారు.

బీఏసీలో అసెంబ్లీ 15 రోజులు నడపాలని డిమాండ్ చేశాము. కానీ బీఏసీ మినిట్స్ ను ప్రభుత్వం బయట పెట్టలేదు. బీఏసీ మీటింగ్‌ను టాంపరింగ్ చేశారు. సభ ఎన్ని రోజులు నిర్వహిస్తారో స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అసెంబ్లీలో ప్రజెం టేషన్ చట్ట విరుద్ధం అని కాంగ్రెస్ చెప్పింది. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ అసెంబ్లీలో పీపీటీ ఇచ్చింది.

చర్చ చేయడానికి ప్రభుత్వం భయపడు తోంది. బిఆర్ఎస్ పార్టీకి మైక్ ఇవ్వమని స్పీకర్ అన్నారు. కేసీఆర్ ను తిట్టడానికి అందరూ ఏకం అవుతారు.కేసీఆర్ ను తిట్ట డానికి ఐదు రోజులుగా అసెంబ్లీని నడిపారు. శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి డిప్యూటీ సీఎంను ఉద్దేశించి ప్రభుత్వం తీరుపై వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం ఇప్ప టికైనా కళ్లు తెరవాలి.

ఇందిరమ్మ ఇళ్ళపై స్పీకర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సభలో ప్రశ్నించారు. మంత్రులు సభలో చెప్పే మాటలకు చేసే పనులకు తేడా ఉందని అంటున్నారు. బిఆర్ఎస్ బాయ్ కాట్ చేసిన తర్వాత అసెంబ్లీలో సభ్యులు నిద్రపోయారు. సభను,సాంప్రదాయాలను మంట కలిపారు. అసెంబ్లీని గాంధీ భవన్‌లా, జూబ్లీహిల్స్ ప్యాలెస్ లా నడిపారు.

అసెంబ్లీని నడపడంలో శ్రీధర్ బాబు విఫలం అయ్యారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ను నేనే ఆపించానని రేవంత్ రెడ్డి




అన్నారు.రేవంత్ రెడ్డి మాటలను ఏపీ ప్రభుత్వం ఖండించింది. సీఎం రేవంత్ రెడ్డిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చాము. రేవంత్ రెడ్డి సమైక్యవాదిలా వ్యవహరిస్తున్నారు.

అసెంబ్లీలో మాకు పీపీటీ అవకాశం ఇవ్వ లేదు.రేవంత్ రెడ్డి తప్పులను ఎత్తి చూపితే స్పీకర్ మైక్ ఇవ్వలేదని అన్నారు. రేవంత్ రెడ్డికి మెంటల్ డిజార్డర్ వచ్చినట్లు ఉంది. కేసీఆర్ ను రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రావాలని అంటారు.ఆ తర్వాత కేసీఆర్ ను బూతులు తిడతారు.రేవంత్ రెడ్డి వాడే భాష నీచంగా ఉంది. అసెంబ్లీలో ఆన్ రికార్డులో సీఎం బూతులు మాట్లాడుతున్నారు.

# కేటీఆర్ అసహనం పరాకాష్టకి చేరింది

- కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీపై మాజీ మంత్రి కేటీఆర్ ఉపయోగించిన భాషపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



**హైదరాబాద్:** రాహుల్ గాంధీని ఆ భాష లో విమర్శిస్తున్నారంటే కేటీఆర్ అసహనం పరాకాష్ట కి చేరింది. అసహనం లో మీ ఓపికను కోల్పోయి, మీ ఓటముల పరంపర కొనసాగుతున్న సందర్భంలో రాహుల్ గాంధీ ని విమర్శించడం ద్వారా పెద్దోడు అయిత అనుకుంటున్నావ్? రాహుల్ గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబం. స్వేచ్ఛ,స్వాతంత్ర్యం కోసం ,అనంతరం దేశ ఐక్యత కోసం ప్రాణాలర్పించిన కుటుంబం.

రాహుల్ గాంధీ మనసు కి సంబంధించిన విషయంలో ఇటువంటి భాష వాడి గొప్ప వాడివికావు. నీ గౌరవాన్ని పోగొట్టుకుంటున్నావ్ కేటీఆర్. రాహుల్ గాంధీని ఈవిధంగా విమర్శించడం మానుకో.

రాజకీయాల్లో విమర్శలు ,ప్రతి విమర్శలు ఉంటాయి.. కానీ ఈవిధంగా భాషను ఉపయోగించి మీకు ఉన్న అసహనాన్ని ఫ్రస్టేషన్ చూపించే ప్రయత్నం చేస్తున్నారు దానిని మానుకోవాలి. జాగ్రత్త.. రాహుల్ ని ఈవిధంగా విమర్శిస్తే ప్రజలే మీకు బుద్ధి చెబుతారు. ఇప్పటికే ప్రజలు అనేకసార్లు బుద్ధి చెప్పారు కేటీఆర్ అని హెచ్చరిస్తున్న.

## వర్సిటీ భూములను ఆర్థిక దోపిడీకి
# వాడుకోవడంపైనే రేవంత్ ఆసక్తి

**- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్:** బడ్జెట్ కేటాయింపుల్లేకుండా రాష్ట్రంలో విద్యావ్యవస్థను ధ్వంసం చేస్తున్న తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యూనివర్సిటీల భూములను కాజేయడంపై 'మిషన్ మోడ్'లో పనిచేస్తోంది. మొన్న హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేటు పరం చేసేందుకు.. అటవీ సంపదను, జీవవైవిధ్యాన్ని లెక్కచేయకుండా ఆ భూమిని చదును చేసేందుకు ప్రయత్నించింది. సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని మొట్టికాయలు వేస్తే వెనక్కు తగ్గింది. ఇప్పుడు హైదరాబాద్, గచ్చిబౌలిలోని ప్రఖ్యాత మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ భూములపై కన్నేసింది. యూనివర్సిటీలోని 50 ఎకరాలను వెనక్కు తీసుకుని మళ్లీ ప్రైవేటుకు కట్టబెట్టేం దుకు రంగం సిద్ధం చేసింది. యూనివర్సిటీల వద్ద భూమి ఉంటే.. అది వర్సిటీల భవిష్యత్ అవసరాలకోసం, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ఉపయోగ పడుతుంది. అంతే తప్ప.. ప్రభుత్వ ఖజానాను నింపేందుకు వీటిని వాడుకోవాల్సిన అవసరం లేదు.ల్యాండ్ బ్యాంక్ పెంచుకోవడం.. యూనివర్సిటీ భూములను ఆర్థిక దోపిడీకి వాడుకోవడంపైనే రేవంత్ రెడ్డి సర్కారు ఆసక్తి చూపిస్తోంది తప్ప రాష్ట్రంలో విద్యా వ్యవస్థ, వర్సిటీల పురోగతిని మాత్రం అంధకారంలోకి నెట్టేస్తోంది.




## కొత్తగా ఓటు అప్లై చేసుకున్న వారికి మున్సిపల్ ఎలక్షన్‌లో అవకాశం కల్పించాలి

**- దబ్బటి శేఖర్**

**భువనగిరి, జనవరి 07(వార్త వేదిక సూర్య):** నూతనంగా ఓటు అప్లై చేసుకున్న వారికి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికైనా అప్లై చేసుకున్న వారికి ఓటు హక్కును కల్పించాలని ఆయన అధికారులను కోరారు. వెంటనే అధికారుల స్పందించి నూతనంగా ఓటు అప్లై చేసుకున్న వారిని ఓటు హక్కును వినియోగించే విధంగా చర్యలు తీసుకొని ఓటర్లకు ఓటు హక్కును కల్పించాలని ఆయన కోరారు

## బాచుపల్లిని ఆదర్శవంతమైన
# గ్రామంగా తీర్చిదిద్దుతా..

**- బాచుపల్లి సర్పంచ్ కొంతం సబితా యుగేందర్ రెడ్డి**

**మహేశ్వరం, జనవరి 07(వార్త వేదిక సూర్య):**

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బాచుపల్లి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని బాచుపల్లి గ్రామ సర్పంచ్ కొంతం సబితా యుగేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బాచుపల్లి నూతన సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామంలో మైసమ్మ గుడికి రోడ్ వేయించిన అని, కందుకూరు నుండి బాచుపల్లి రోడ్ కూడా



వేయించ అని అన్నారు..అదేవిధంగా గ్రామంలో డ్రైనేజ్, సిసి రోడ్లు, లైట్లు, వాటర్, విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే నేను మా ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ అందరం కలిసి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు ప్రజలు ఏ సమస్యతో నా వద్దకు వచ్చిన వెంటనే పరిష్కారం చేసి చూపిస్తానని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. గ్రామంలో నిరుపేదలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సహకారాన్ని అందిస్తానని అలాగే ఆర్థిక సాయం. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని. సమస్యలపై ప్రత్యేక అధికారులతో చర్చిస్తామని గ్రామంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటామని అన్నారు. గ్రామంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి చేయడమై నా లక్ష్యం అని సర్పంచ్ కొంతం సబితా యుగేందర్ రెడ్డి అన్నారు.

## ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన మిత్రులకు
# పూర్వ విద్యార్థులు ఘన సన్మానం

**మోటకొండూరు, జనవరి 07(వార్త వేదిక సూర్య):**

తమతో చదువుకొని ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన మిత్రులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చాడ గ్రామానికి




చెందిన ఆకుల శ్రీను సర్పంచ్ గా,భూమయ్య ఉప సర్పంచ్ ఇటీవలి ఎన్నికల్లో ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారిని చాడ గ్రామ జెడ్పీహెచ్ఎస్ 2000-2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు వారికి శుభాకాంక్షలు తెలిపి వారిని ఘనంగా సన్మానించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మాతో కలిసి చదివి నేడు గ్రామ ప్రజల మన్నెలను పొంది ప్రజా ప్రతినిధులుగా గెలవడం ఛాల గర్వంగా ఉందన్నారు. భవిష్యత్‌లో మరింత ఎదగలనీ ప్రజలకు సేవలు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి మహేందర్ చంద్రచారి, సంతోష్ కుమార్, మధు, శోభ, అనిత, అలివేలు ,రాధిక, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితాలో భారీ లోపాలు

**తక్షణ సవరణ కోరిన మిర్జా ముక్రం బైగ్**





**కోరుట్ల, జనవరి 07(వార్త వేదిక సూర్య):** కోరుట్ల పట్టణ మున్సిపల్ అధికారులు ఇటీవల విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అనేక లోపాలు ఉన్నాయని, వాటిని వెంటనే సవరించాలని కోరుట్ల డెవలప్మెంట్ ఫోరం ఉపా ధ్యక్షులు మిర్జా ముక్రం బైగ్ డిమాండ్ చేశారు.15వ వార్డు మరియు ఇతర వార్డులలో ముసాయిదా ఓటర్ల జాబితాలో గత పదిహేను నుంచి ఇరవై సంవత్సరాలుగా తమ వార్డులో నివసించని వ్యక్తుల పేర్లు చేర్చబడినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, ఇతర వార్డులకు చెందిన సుమారు 100 నుంచి 150 మంది ఓటర్ల పేర్లు కూడా 15వ వార్డు ఓటర్ల జాబితాలో ప్రచురితమయ్యాయని తెలిపారు.ఈ లోపాలను వెంటనే సరిదిద్దాలని కోరుతూ బుధవారం రోజున మున్సిపల్ కమిషనర్ రవీంధర్, ఆర్డీవో, ఎమ్మార్వోలకు సంబంధిత అధికారులను ముసాయిదా ఓటర్ల జాబితాను పునఃపరిశీలించి, న్యాయసమ్మతంగా సవరించా లని ఆయన అధికారులను కోరారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## వాలంటైన్స్ డే రోజు

# కపుల్ ఫ్రెండ్లీ మూవీ రిలీజ్



టాలీవుడ్ యాక్టర్ సంతోష్ శోభన్ హీరో గా నటిస్తున్న చిత్రం 'కపుల్ ఫ్రెండ్లీ'. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్‌బ్యానర్‌పై తెరకెక్కుతోంది. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా మేకర్స్ రిలీజ్ అప్‌డేట్ అందిస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. ఈ మూవీని వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్. సన్‌లైట్‌లో హీరోహీరోయిన్లు రొమాంటిక్ మూడ్‌లో ఉన్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి అజయ్ కుమార్ రాజు పీ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన టీజర్ మిడిల్ క్లాస్ కష్టాల నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. టీజర్‌లో నెల్లూరు కుర్రాడైన శివ (సంతోష్ శోభన్) ఇంటీరియర్ డిజైనింగ్ చేస్తూ, సరైన ఉద్యోగం లేక చెన్నైలో కష్టాలు పడుతుంటాడు. ఖర్చుల కోసం బైక్ పూలింగ్(రాపిడో లాంటివి) చేస్తుంటాడు. ఈ క్రమంలోనే ప్రీతి (మానస వారణాసి) అతని బైక్‌లో ప్రయాణిస్తుంది. అలా అనుకోకుండా కలిసిన ఈ ఇద్దరూ ఆ తర్వాత ఎలా ప్రేమలో పడతారు..? ఆ తర్వాత ఏం జరిగింది..? అనే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు టీజర్ చెప్పకనే చెబుతోంది.



'అనగనగా ఒక రాజు'తో ఈ సంక్రాంతికి అలరించడానికి సిద్ధమయ్యారు నటి మీనాక్షి చౌదరి . నవీన్ పొలిశెట్టితో కలిసి ఆమె నటించిన ఈ చిత్రం జనవరి 14న విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మీనాక్షి తన పెళ్లంటూ వస్తోన్న రూమర్స్‌పై స్పందించారు. 'లక్కీ భాస్కర్' తర్వాత తల్లి పాత్రలు చేయడానికి మీకు ఆసక్తి లేదని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి.. నిజమేనా?' అనే ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. అసలు రూమర్స్ ఎలా సృష్టిస్తారో నాకు అర్థం కావట్లేదు. నేను అలాంటి కామెంట్స్ ఎక్కడా చేయలేదు. కథ, పాత్రకు ప్రాధాన్యమిస్తాను. కథ బాగుంటే ఎలాంటి పాత్రలోనైనా చేస్తాను.

## నేనిప్పడే పెళ్లి చేసుకోవడం లేదు

### - రూమర్స్‌కు చెక్ పెట్టిన మీనాక్షి చౌదరి

నేను పెళ్లి చేసుకోనున్నట్లు కూడా ఇటీవల ఎన్నో వార్తలు వచ్చాయి. అలాంటి రూమర్స్ విని నేను అలసిపోయాను. వాటిలో నిజం లేదు. నేను ఇప్పడే పెళ్లి చేసుకోవడం లేదు' అని మీనాక్షి స్పష్టతనిచ్చారు. టాలీవుడ్ యంగ్ హీరోతో మీనాక్షి ప్రేమలో ఉన్నట్లు ఇటీవల జోరుగా ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని త్వరలోనే పెళ్లి చేసుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల ఆమె టీమ్ ఈ రూమర్స్‌ను ఖండించినప్పటికీ ఇవి ఆగలేదు. ఇప్పుడు ఏకంగా మీనాక్షినే దీనిపై స్పష్టతనిచ్చి చెక్ పెట్టారు.

## మా ఇంటి బంగారంతో సమంత పలకరింపు




సమంత అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న చిత్రం 'మా ఇంటి బంగారం'. దర్శకురాలు మినహా ఇప్పటివరకూ ఎవరూ ఈ సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ ఇవ్వలేదు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్‌ను సామ్ షేర్ చేశారు. ఈ సంక్రాంతికి టీజర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్న సమంత .. ఆసక్తికర క్యాప్షన్ పెట్టారు. 'మీరు చూస్తా ఉండండి..

మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది అంటూ రాశారు. జనవరి 9న ఈ మూవీ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో అభిమానులు సంబర పడుతున్నారు. 'క్వీన్ ఈజ్ బ్యాక్' అని కామెంట్స్ చేస్తున్నారు. 'ఓ బేబీ' తర్వాత సమంత దర్శకురాలు నందిని రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. గతేడాది అక్టోబర్ 2న దీని షూటింగ్‌ను ప్రారంభించారు. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత నిర్మిస్తున్న రెండో చిత్రమిది. దర్శకుడు రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరి సహ నిర్మాతలు. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందుతున్నట్లు సమాచారం. ఇందులో సమంతతో పాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలకపాత్రలో నటిస్తున్నారు. దీనితో పాటు సమంత ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' లో నటిస్తున్నారు. దర్శకద్వయం రాజ్, డీకే దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆదిత్యరాయ్ కపూర్, అలీ ఫజల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా ఇది రూపొందుతోంది.


### ఇప్పటికే రూ.1240 కోట్లు వసూళ్లు

ధురంధర్ సినిమా బాక్సాఫీసు వద్ద దూసుకెళ్తున్నది. ఆ ఫిల్మ్ కలెక్షన్ల జోరు తగ్గడం లేదు. తాజాగా ఆ ఫిల్మ్ ఓ కొత్త రికార్డు క్రియేట్ చేసింది. అత్యధిక వసూళ్లు చేసిన హిందీ భాష చిత్రంగా ధురంధర్ ఘనత సాధించింది. ఇప్పటి వరకు హిందీ భాషలో ధురంధర్ సినిమా రూ.1240 కోట్లు ఆర్జించినట్లు ఫిల్మ్ మేకర్స్ పేర్కొన్నారు. ఆదిత్య ధార్ డైరక్షన్‌లో వచ్చిన ధురంధర్ సినిమా ప్రస్తుతం సంచలనాలు నమోదు చేస్తున్నది. జియో స్టూడియోస్ ప్రకారం ఆ ఫిల్మ్ కేవలం హిందీ భాషలోనే

## ఆగని దురంధర్ దూకుడు



ఇప్పటి వరకు 1240 కోట్లు ఆర్జించింది. భారత్‌లో ఇప్పటి వరకు 968 కోట్లు ఆర్జించింది. ఇక విదేశాల్లో ఆ సినిమాకు 272 కోట్లు వచ్చాయి. దురంధర్ 2 చిత్రాన్ని మాత్రం హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఆ ఫిల్మ్ ఈ ఏడాది మార్చి 19న రిలీజ్ కానున్నది. అయితే తొలి పార్ట్‌కు విపరీతమైన డిమాండ్ ఉన్న కారణంగా.. ఆ ఫిల్మ్ సీక్వెల్‌ను పలు ఇతర భారతీయ భాషల్లో రిలీజ్ చేసే ఉద్దేశంతో నిర్మాతలు ఉన్నారు. రిలీజైన తర్వాత ధురంధర్ చిత్రం హిందీ భాషలో పలు రికార్డులు నెలకొల్పింది. కేవలం 16 రోజుల్లోనే ఇండియాలో 500 కోట్లు వసూల్ చేసింది. ఇది బాలీవుడ్‌లో రికార్డు. ఇక ఆ తర్వాత అదే వేగంతో 600, 800, వెయ్యి కోట్ల క్లబ్‌కు చేరుకున్నది.





## ఆ రెండు చిత్రాలకు

# హైకోర్టులో ఊరట

### టిక్కెట్లు పెంచుకునేలా ఉత్తర్వులు

'ది రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్ర నిర్మాతలకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల విషయంలో గతంలో సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు 'పుష్ప2', 'ఓజీ', 'గేమ్ ఛేంజర్', 'అఖండ 2' చిత్రాలకే పరిమితం చేసింది. దీంతో తాజా చిత్రాల నిర్మాతలకు ఊరట లభించినట్లయ్యింది. టికెట్ ధరలు పెంచడానికి వీల్లేదంటూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ 'రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్ర నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని కోరుతూ వేర్వేరుగా పిటిషన్లు వేశారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల కోసం హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని కోరారు. దీనిపై బుధవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. గతంలో ఇచ్చిన తీర్పును ఆ చిత్రాల వరకే పరిమితం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఈ రెండు చిత్రాలకు టికెట్ ధరలు పెంచుకునే అవకాశం లభించింది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'ది రాజాసాబ్' జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదల కానుంది. హైకోర్టు ఉత్తర్వులతో 'ది రాజాసాబ్' బుకింగ్స్ ఓపెన్ కానున్నాయి.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**